# దట్సాల్! 'విజయార్క'

**"ఏయ్! ఏమిటా తొందర? ఆయన ఆఫీసుకు వెళ్లి అరగంటైనా కాలేదు. పొరపాటున వెనక్కి తిరిగొస్తే..." భర్త ఆఫీసుకు వెళ్లిన వెంటనే సుడిగాలిలా టెలిఫోన్ బూత్ పక్కనుంచి, తన యింట్లోకీ, ఆనక తన పడగ్గదిలోకి వచ్చేసి, తనని చుట్టేస్తున్న కపర్దిని తర్జని చూపి హెచ్చరించింది.**

**"అబ్బ! మొన్న రెండో ఆదివారం. నిన్న ఆదివారం. ఈ రెండ్రోజులూ ఎంత కష్టపడ్డానో తెలుసా? అతను వెనక నుంచి ఆమెను వాటేసుకుని, ఆమె మెడమీద ఓ చుంబనక్షతాన్ని సృష్టించి అన్నాడు.**

"ఇదిగో! ఈ 'అతే' పనికిరాదంటాను. అయినా నువ్వు ఆఫీసుకు వెళ్లవా?" కావాలనే అడిగింది.

'ఓ గంట పర్మిషన్ పెట్టానులే. అబ్బబ్బ! మాటలతో ఆలస్యం చేసేలా వున్నావు!" ఆమెను మంచం మీద పడేసి అన్నాడు.

మౌనంగా వుండిపోయింది ఆమె.

కపర్దితో ఆమె పరిచయం చాలా డ్రమెటిగ్గానే జరిగింది. ఓ రోజు యింట్లో కరెంటు పోతే ఫ్యూజు చెక్ చేయటానికి భర్త లేడని, పక్కింట్లో వుండే కపర్ది దగ్గరికి వెళ్లింది. తనని చూసి కొద్దిక్షణాలు మాటలు మరిచిపోయిన కపర్ది ఆ తరువాత తేరుకొని తనకూడా వచ్చి, ఫ్యూజు సరిచేసి వెళ్లాడు. ఫ్యూజు పెడుతున్నప్పుడు తను క్యాండిల్ పట్టుకొని అతని పక్కనే నిలబడివుంది. అతను స్టూలెక్కి, ఫ్యూజు బిగించి, కింద పడబోయి (పడబోయినట్టు నటించి) తన భుజాన్ని ఆసరాగా పట్టుకున్నాడు. వెంటనే "సారీ!" అని (అదికూడా నటించి) వెళ్లిపోయాడు.

ఆ తర్వాత పరిచయం పెరిగింది. తన భర్త ఆఫీసుకు వెళ్లగానే యితగాడు రావటం. "నిన్న షాపింగ్ చేస్తుంటే ఈ హ్యాండ్ బ్యాగ్ కనిపించింది. ముద్దొచ్చింది. మా ఆవిడకు హ్యాండ్ బ్యాగులు వేలాడేసుకొని తిరిగే అలవాటు లేదు. మీకయితే బావుంటుందేమో...!"

ప్యూర్ లెదర్ బ్యాగ్. బావుంది. అది తన కోసమే తెచ్చాడని తెలుసు. అయినా తెలియనట్టే నటించింది. ఆమెకు అతడి హోదా నచ్చింది. అతడిచ్చే గిఫ్టులూ నచ్చాయి. పెళ్లయిన పదేళ్లుగా ఎప్పుడూ మల్లెపూలు కూడా తీసుకురాని తన పిసినారి భర్త కన్నా, యితడే మేలనుకుంది. ఆమె అలా అనుకోవడం కపర్ది పాలిట వరమైంది. ఆ తర్వాత ఆమె అప్పుడప్పుడు అతనికి శారీరకంగా సొంతమవుతూ వస్తూంది.

భర్త ఆఫీసుకు వెళ్లగానే కపర్ది వస్తాడు. ఓ అరగంటో... గంటో వుండి ఏదో ఓ గిఫ్ట్ యిచ్చి, తనూ ఓ గిఫ్ట్ (శారీరకసుఖం) పొంది వెళ్తాడు.

✣ ✣ ✣

"నీకు ముప్ఫయ్యేళ్లంటే నమ్మబుద్ధి కావటం లేదు! నువ్వు అబద్ధం చెబుతున్నావు కదూ? మా ఆవిడ పాతికేళ్లకే ముసల్దానిలా తయారైంది" అందమైన అబద్ధం ఆడేశాడు కపర్ది.

కపర్ది భార్య వయసు ముప్ఫయి రెండు. అందంగా వుంటుంది. ఆ విషయం ఈమెకు తెలుసు. అయినా 'అబద్ధం' అనే ముసుగు తనూ తొడుక్కుంది.

అతనామె బ్లౌజు మీద చెయ్యేశాడు. "ఈ హుక్స్ కనిపెట్టిందెవరో... నాకు బోల్డు కోపంగా వుంది" అన్నాడు తన అసహనాన్ని హుక్స్ మీద ప్రదర్శించాడు.

"అవునవును. కాసేపయ్యాక ఈ చీరా, లంగా కనిపెట్టిన వాళ్లమీద కూడా మీకు కోపం వస్తుంది. నాకు తెలుసు" ఆమె కిలకిలా నవ్వింది.

నిజమే. అతని కోపం ఆమె శరీరం మీద వున్న బట్టల మీద. అతని మోహం మెరిసే అనాచ్ఛాదితమైన ఆమె మేని మీద...

ఫ్యాన్ వేగం కూడా మొహాలకు పడుతున్న చెమటను తరిమేయలేకపోయింది.

అతను ఆబగా, ఆత్రంగా ఆమెను ఆ.. క్ర.. మిం.. చు.. కుం.. టూ..

ఇద్దరి మధ్యా వేడి నిట్టూర్పులే నేపధ్యసంగీతమయ్యాయి. చుంబనక్షతాలే శృంగారయుద్ధంలో ఆయుధాలయ్యాయి.

మల్లెలు నలిగి, శరీరాలు అలసి, ఓ పక్కన సేదదీరాయి.

✣ ✣ ✣

"ఈ అనుభవం ప్రతి సారీ నాకు కొత్తగానే వుంటుంది" అతనన్నాడు మురిపంగా.

"నిజ్జంగా నిజమా?" ఆమె అడిగింది నేలమీద వున్న తన దుస్తులను అందుకొని కట్టుకుంటూ.

"నిజం! ఇందాకటి మన ముద్దు మీదొట్టు!"

"మీరు అప్పుడప్పుడూ కథల్రాస్తారా?"

"ఊహూ... మా ఆవిడకూ, ఆలస్యమైతే మా బాస్‌కూ కథలు చెబుతూవుంటాను."

"ఇంతకీ ఈవేళ తమరు నాకిచ్చే మధురమైన కానుకేమిటో?"

అతను జేబులోనుంచి ఓ వస్తువు బయటకు తీశాడు. ఆమెను కళ్లు మూసుకోమన్నాడు.

ఆమె కళ్లు మూసుకుంది.

తన చేతిలోని బంగారు గొలుసు ఆమె మెడలో అలంకరించి కళ్లు తెరవమన్నాడు.

కళ్లు తెరిచి, ఆనందంగా అద్దంలో చూసుకొని కొయ్యబారిపోయింది ఆ గొలుసు చూసి!

"నీ గొలుసు రంగు మారుతోంది. మెరుగు పెట్టిస్తాను" అని నాలుగు రోజుల క్రితం తన గొలుసు తీసుకెళ్లిన భర్త విచారంతో యింటికొచ్చి, "ఎవరో జేబు కొట్టేశారు, గొలుసు పోయిం"దని




రోజంతా పచ్చిగంగ ముట్టలేదు. ఆ గొలుసే ఇది!

"మా ఆవిడకు పుట్టింటివాళ్ళ మూడు నాలుగు రోజుల క్రితం పంపించారట. (ఆ అందమైన అబద్ధం కపర్దికి అతని భార్య చెప్పింది) గొలుసు మెరవటం లేదనీ, మెరుగు పెట్టిస్తాననీ చెప్పి తీసుకొచ్చాను. నో ప్రాబ్లం! జేబు కొట్టేశారని అబద్ధమాడి, ఈ పూటకు పచ్చి గంగ కూడా ముట్టను-అంటాను. పిచ్చిది! నమ్మేస్తుంది!" కపర్ది చెప్పుకుపోతున్నాడు.

ఆమె బుర్ర గిర్రున తిరిగిపోతూంది. నలుగురూ తేలు కుట్టిన దొంగలే! తనలాంటి అందమైన భార్యకు పూలు కూడా తీసుకురాని తన భర్త, మరో అమ్మాయికి తన భార్య గొలుసునే ఉదారంగా (?) ఇస్తే, ఆవిడ భర్త అదే గొలుసును... త్యాగి... పొరుగింటి కూర ఏదేనా బావుంటుందా? ఈ తప్పెవరిది? తప్పంతా తమలోనే వుందా?

ఆమె ఇప్పుడిప్పుడే నైతికానైతికాల మీమాంసలో పడి కొట్టుమిట్టాడు తోంది.

ఆమెలాంటి వాళ్ళ మారటానికి ఆట్టే సమయం పట్టకపోవచ్చు!

దట్సాల్!! ■